

నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో
ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365



# నేటి దర్శిని

WWW.NETIDARSHINI.COM

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రంగారెడ్డి ఆదివారం 22-03-2026 సంపుటి: 01 సంచిక : 276 వేల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Sunday 22-03-2026 Volume :01 Issue: 276 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani





Contact Number
9059328777


# యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం



## ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత

- ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం
- సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం
  ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్

**వాషింగ్టన్, మార్చి 21(నేటి దర్శిని)**

యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

-మిగతా 2 లో





## దాడులతో దద్దరిల్లుతో పశ్చిమాసియా

- ఇరాన్ అణు కేంద్రంపై వైమానిక దాడులు
- నష్టం లేదని తెలిపిన ఇరాన్
- అంతర్జాతీయ ఉల్లంఘనేనని ఆరోపణ

**టెహ్రాన్**

దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. తాజాగా ఇరాన్‌లోని నతాంజ్ అణు శుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ మరోసారి దాడులకు పాల్పడినట్టు స్థానిక మీడియా సంస్థ తస్నిమ్ తెలిపింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత నతాంజ్ అణు క్షేత్రంపై దాడులు చేయడం ఇది రెండోసారి. నతాంజ్ అణు క్షేత్రంపై అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడ్డాయని, అయితే రేడియోధార్మిక పదార్థాల లీకేజీ జరగలేదని, పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి సమస్యా లేదని తెలిపింది నతాంజ్ క్షేత్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. అమెరికా, ఇజ్రాయెల్ అణ్వాస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం, ఇతర అణు భద్రత నిబంధనలు, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించాయని పేర్కొంది. నేరపూరిత చర్యల్లో భాగంగానే నతాంజ్ అణు కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దాడులు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. యుద్ధం ప్రారంభమైన మొదటి

-మిగతా 2 లో



# ఆయిల్ పామ్ రిఫైనరీ

సిద్ది పేటలో ఏర్పాటుకు రెడీ

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

- భారీగా ఏర్పాట్లు చేసిన వ్యవసాయాధికారులు
- రైతుబంధు నిధులను కూడా విడుదల చేయనున్న సిఎం
- సిఎం రాకతో నర్మెట్టలో భారీగా బందోబస్తు..ఏర్పాట్లు

**సిద్దిపేట మార్చి 21(నేటి దర్శిని)**

: సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం

-మిగతా 2 లో

## జీవన్‌రెడ్డితో మంత్రులు చర్చలు

- పార్టీ మారే ఆలోచన విరమించుకోవాలని వినతి
- పార్టీలో అవమానం జరుగుతుంటే ఎలా అని జీవన్ నిలదీత
- భవిష్యత్ కార్యాచరణను నేడు చెబుతానన్న జీవన్ రెడ్డి



**జగిత్యాల, మార్చి 21(నేటి దర్శిని)**

పార్టీ మారతానన్న కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని బుజ్జగించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్, ఎమ్మెల్యే సత్యం భేటీ అయ్యారు. గంటకుపైగా సమావేశమయ్యారు. పార్టీలో గౌరవం దక్కడం లేదని ఈ సందర్భంగా మంత్రుల ముందు జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సమస్య ఉంటే అధిష్టానంతో మాట్లాడుదామని, పార్టీ మారే ఆలోచన మంచిది కాదని సూచించారు. దీనికి జీవన్ రెడ్డి పెద్దగా స్పందించలేదు. ఈ భేటీ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడారు. జీవన్‌రెడ్డి 4 దశాబ్దాలుగా పార్టీలో ఉన్నారని అన్నారు. ఆయనతో అనేక అంశాలు చర్చించినట్లు తెలిపారు. ఆయన ఆవేదనను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ భేటీ అనంతరం జీవన్‌రెడ్డి మాట్లాడారు.

-మిగతా 2 లో



## యుద్ధరీతులు మారుతున్నాయి

- యువత దేశ రక్షణకు నడుం బిగించాలి
- సైన్యం, పౌరులు బలంగా ఉన్నప్పుడే దేశం ముందడుగు వేస్తుంది
- ప్రతి పౌరుడు అన్ని వేళలా దేశ రక్షణ కోసం సన్నద్ధమై ఉండాలి
- కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,**

నేటి రోజుల్లో యుద్ధం అంటే కేవలం సరిహద్దుల్లో జరిగే ఘర్షణ మాత్రమే కాదని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.ఆధునిక యుద్ధ పరిస్థితులకు అనుగుణంగా దేశంలో ఆయుధ సంపత్తిని అభివృద్ధి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగానే సాయుధ దళాలకు అధునాతన, స్వదేశీ ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశ రక్షణలో యువత కూడా తమ వంతు పాత్ర పోషించాలని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఎటువంటి సమస్యనైనా ఎదుర్కోగలిగేలా క్రమశిక్షణ, మానసిక దృఢత్వం పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం యుద్ధం సరిహద్దులను దాటిందని.. ఆర్థిక, డిజిటల్, ఇంధన, ఆహార భద్రతలు కూడా జాతీయ భద్రతలో భాగమయ్యాయని అన్నారు.

-మిగతా 2 లో

## అతిపెద్ద చౌరబాటుదారుడు మోదీయే



- బీజేపీని రాష్ట్రంలోకి రాకుండా చూస్తాం.
- బీజేపీ నుంచి దేశాన్ని, బెంగాల్‌ను కాపాడటమే టీఎంసీ ప్రాథమిక కర్తవ్యం.
- సర్ ద్వారా ప్రజల ఓటు హక్కుల్ని కాలరాసింది బీజేపీ
- బీజేపీ అంటే గూండాలు, దొంగల పార్టీ.
- బెంగాల్‌లోని అన్ని కులాలు, వర్గాల ప్రజలకు అండగా ఉంటా'
- ఈద్ ర్యాలీలో మమత బెనర్జీ వ్యాఖ్యలు

**కోల్‌కతా, మార్చి 21(నేటి దర్శిని)**

దేశంలో అతిపెద్ద చౌరబాటుదారుడు ప్రధాని మోదీయే అని విమర్శించారు పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ. బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని రెడ్ రోడ్‌లో శనివారం జరిగిన ఈద్ ర్యాలీలో మమత పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మోదీపై, బీజేపీపై విమర్శలు గుప్పించారు. 'దేశంలో అతిపెద్ద చౌరబాటుదారుడు మోదీ. బెంగాల్‌ను ఎవరు లక్ష్యంగా

-మిగతా 2 లో

## ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

- డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పతనం
- రాబోయే ద్రవ్యోల్బణ సునామీకి సంకేతాలు: రాహుల్

**న్యూఢిల్లీ,**

పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో దేశీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. రూపాయి విలువ పతనం, ఇంధనం ధరలు పెరగడం రాబోయే ద్రవ్యోల్బణ సునామికి సంకేతాలని అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన ఒక పోస్ట్ పెట్టారు. 'డాలర్‌తో పోల్చిస్తే రూపాయి విలువ ఆల్ టైమ్ కనిష్టానికి పడిపోయింది. త్వరలోనే అది 100 మార్క్‌ను తాకవచ్చు. పారిశ్రామిక ఇంధనం ధరల్లో స్వల్ప పెరుగుదల చోటుచేసుకుంది. ఇవి కేవలం గణాంకాలు కావు. ద్రవ్యోల్బణం పెరగబోతోందనడానికి సంకేతాలు' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. కరెన్సీ పతనం, ధరలు పెరుగుదల ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు.

-మిగతా 2 లో



## ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు



- వాటికి చట్టబద్దత కల్పించాలని ప్రైవేట్ బిల్లు పెడతాం
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్, మార్చి 21(నేటి దర్శిని)**

ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వెల్లడించారు. ఈ విషయంలో అసెంబ్లీ స్పీకర్, శాసనమండలి చైర్మన్‌ను కలుస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదన్నారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

-మిగతా 2 లో

## రాష్ట్రాలకు 20 శాతం అదనపు ఎల్పీజీ..

- కేటాయింపులకు కేంద్రం ఆమోదం

**న్యూఢిల్లీ,**

కమర్షియల్ గ్యాస్ కొరతను అధిగమించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కమర్షియల్ లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ లో అదనంగా 20 శాతం కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. తాజా చర్యతో సంక్షోభ కాలానికి ముందున్న ఎల్పీజీ కేటాయింపుల్లో ఇప్పటి కేటాయింపులు 50 శాతానికి చేరినట్లయ్యిందని కేంద్రం పేర్కొన్నది. అయితే వీటిలో హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, సబ్సిడీల్లో ఆహారం అందించే కేంద్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది.చమురు కంపెనీల వద్ద రిజిస్టరైన వాణిజ్య సంస్థలతోపాటు పైప్డ్

-మిగతా 2 లో



# శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా?


## నర్మెట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మా శ్రమ ఫలితం

- కాళేశ్వరంతో వ్యవసాయాన్ని పండగ చేశాం
- సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి మేం నిర్మించాం
- ఒక్కటంటే ఒక్క పనిచేయని రేవంత్
- ప్రాంభోత్సవాలకు రావడం..రిబ్బన్ కట్ చేయడం మీ వంతా
- మీడియా సమావేశంలో మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట మార్చి 21(నేటి దర్శిని)**

సిద్దిపేట నియోజకవర్గానికి చేసిన ద్రోహం, నిధుల రద్దుపై ముఖ్యమంత్రి వివరణ ఇవ్వాలని స్తానిక ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ ప్రారంభించబోయే అభివృద్ధి పనుల్లో ఏ ఒక్కటీ కాంగ్రెస్ ఇచ్చిందని లేదని.. అవన్నీ బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నవే అని తెలిపారు. శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా? అంటూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు ఘాటు విమర్శలు చేశారు.

-మిగతా 2 లో



## దాడులతో దద్దరిల్లుతో పశ్చిమాసియా

(మొదటి తరువాయి)

వారంలోనే నతాంజ్ అణు కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు దిగిన సంగతి తెలిసిందే .తాము జరిపిన దాడుల్లో ఇరాన్‌కు భారీ నష్టం వాటిల్లిందని, ఇక ఆ దేశానికి యురేనియం శుద్ధి, బాలిస్టిక్ క్షిపణుల తయారీ సామర్థ్యం లేదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు ప్రకటించారు. నెతన్యాహు ప్రకటించిన కొద్ది గంటల్లోనే నతాంజ్ అణు కేంద్రంపై దాడులు జరగడం గమనార్హం. నతాంజ్ అణు కేంద్రం టెహ్రాన్‌కు దాదాపు 220 కిలోమీటర్ల దూరంలో ఉంది.

## యుద్ధరీతులు మారుతున్నాయి

(మొదటి తరువాయి)

వాటి ద్వారా ఒక దేశం మరో దేశాన్ని బలహీనపరిచే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రతి పౌరుడు అన్ని వేళలా దేశ రక్షణ కోసం సన్నద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్‌లోని సైనిక పాఠశాల ఆవిర్భావ దినోత్సవంలో వర్చువల్‌గా పాల్గొన్న రాజ్‌నాథ్ మాట్లాడుతూ..ఈ వ్యాఖ్యలు చేశారు. సైన్యం, పౌరులు బలంగా ఉన్నప్పుడే దేశం ముందడుగు వేస్తుందన్నారు. దేశ రక్షణలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారు. నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సీసీ)లో ప్రవేశాల సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గతంలో 17 లక్షలుగా ఉన్న నియామకాలను 20 లక్షలకు పెంచుతున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రజా-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) నమూనాలో దేశవ్యాప్తంగా 100 కొత్త సైనిక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సైనిక పాఠశాలల్లో బాలికలు ఎక్కువ సంఖ్యలో చేరుతుండడాన్ని చరిత్రాత్మకమైన ముందడుగు అని అభివర్ణించారు. ఈ నిర్ణయం దేశ 'నారీ శక్తి'ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. బాలికా క్యాడెట్లు తమ సామర్థ్యాలను నిరంతరం నిరూపించుకుంటున్నారని, వివిధ రంగాలలో భవిష్యత్ నాయకులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు.

## జీవన్‌రెడ్డితో మంత్రులు చర్చలు

(మొదటి తరువాయి)

తన నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదన్నారు. పూర్తి వివరాలు రేపు వెల్లడిస్తానని చెప్పారు. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డి పార్టీ మారుతారన్న ప్రచారంతో ఇద్దరు మంత్రులను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. పార్టీ వీడకుండా ఉండేందుకు ఆయనతో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ సంప్రదింపులు మొదలుపెట్టారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ.. అసలు కాంగ్రెస్ నాయకులకు అన్యాయం చేయడంపై జీవన్ రెడ్డి కొంతకాలంగా బహిరంగంగానే అసమ్మతి తెలుపు తున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కూడా ఆయన అధిష్ఠానాన్ని కోరారు. కానీ హైకమాండ్ పట్టించుకోకపోవడంతో పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లో సమావేశానికి రావాలని రాష్ట్ర ఏఐసీసీ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆహ్వానించారు. కానీ మీనాక్షి నటరాజన్‌తో జరగాల్సిన మీటింగ్‌కు జీవన్ రెడ్డి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలోనే జీవన్ రెడ్డి ఇంటికి ఉదయం మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి వెళ్లారు. జీవన్ రెడ్డితో అల్పాహారం చేస్తూ ముచ్చటిస్తున్నారు. కాగా, రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా ఇవాళ కాంగ్రెస్ పార్టీ లేదని జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ సమయంలో మీడియాను లోపలికి అనుమతించకుండా రహస్యంగా చర్చించారు. ఈ నెల 25వ తేదీన కాంగ్రెస్ పార్టీకి జీవన్ రెడ్డి రాజీనామా చేస్తున్నారని సమాచారం.

## అతిపెద్ద చౌరబాటుదారుడు మోదీయే

(మొదటి తరువాయి)

చేసుకుంటారో వారు నరకానికి వెళ్తారు. బీజేపీని రాష్ట్రంలోకి రాకుండా చూస్తాం. మోదీ నుంచి, బీజేపీ నుంచి దేశాన్ని, బెంగాల్‌ను కాపాడటమే టీఎంసీ ప్రాథమిక కర్తవ్యం. బెంగాల్ మత సామరస్యాన్ని కాపాడుతాం. సర్ ద్వారా ప్రజల ఓటు హక్కుల్ని కాలరాసింది బీజేపీ. సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటాం. బీజేపీ అంటే గూండాలు, దొంగల పార్టీ. మీ ఓటు హక్కును మోదీ తీసుకోకుండా చూస్తా. ప్రజాస్వామ్యాన్ని, ప్రతి పౌరుడి హక్కుల్ని కాపాడేందుకు పోరాడుదాం. కొందరు ప్రజల ఓట్లు సర్ పేరుతో తీసేశారు. నేను దీనికోసం కోల్‌కతా నుంచి ఢిల్లీ వరకు, హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు దాకా వెళ్లా. ప్రజల హక్కులకు రక్షణ దొరుకుతుందనుకుంటున్నా. బెంగాల్‌లోని అన్ని కులాలు, వర్గాల ప్రజలకు అండగా ఉంటా' అని మమత వ్యాఖ్యానించారు. అయితే, మమత వ్యాఖ్యలపై బెంగాల్ బీజేపీ నేతలు మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామనే నిరాశ, భయంతో మమత ఇలా ప్రధానిపై విమర్శలు చేస్తున్నారని బీజేపీ నేత శిశిర్ బజోరియా అన్నారు. మమత ఉపయోగించిన భాష సరికాదన్నారు. ప్రధాని మోదీని చౌరబాటుదారుడు అని ఎవరు అన్నా వారికి రాజ్యాంగబద్ధమైన పదవిలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. ఇక, బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడుతాయి.

## ఆర్థిక వ్యవస్థపై యుద్ధ ప్రభావం

(మొదటి తరువాయి)

ఇది సాధారణ పరిస్థితి అని ప్రభుత్వం చెప్పవచ్చు కానీ వాస్తవం అందుకు భిన్నంగా ఉందని, సామాన్యుడి జేబుకు చిల్లుపడుతుందని అన్నారు. సామాన్యుడిపై నాలుగు రకాలుగా ద్రవ్యోల్బణం ప్రభావం పడుతుందని రాహుల్ పేర్కొన్నారు. వస్తువుల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరుగుతాయని, చిన్న, మధ్యతరహా పరిశ్రమలపై (ఎంఎస్ఎంఈ) తీవ్ర ప్రభావం పడి అవి కుదేలవు తాయని, ప్రతి వస్తువు ధర పెరిగిపోతుందని, విదేశీ పెట్టుబడులు దేశం నుంచి వేగంగా తరలిపోతాయని, ఇందువల్ల స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. త్వరలో నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు జరుగనున్నాయని, అవి పూర్తి కాగానే పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ ధరలను ప్రభుత్వం భారీగా పెంచుతుందని రాహుల్ జోస్యం చెప్పారు. కేంద్రంపై నేరుగా విరుచుపడుతూ... ఆర్థిక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనే స్పష్టమైన ప్రణాళిక ఏదీ కేంద్రం వద్ద లేదని అన్నారు. 'మోదీ ప్రభుత్వానికి దిశానిర్దేశం కానీ వ్యూహం కానీ లేవు. వారి వద్ద ఒట్టి మాటలే ఉన్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతుందనేది కాదు..సామాన్యుడి పళ్ళెంలో ఏమి మిగిలిందనేదే అసలు ప్రశ్న' అని రాహుల్ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## రాష్ట్రాలకు 20 శాతం అదనపు ఎల్పీజీ..

(మొదటి తరువాయి)



నేచురల్ గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికే ఈ అదనపు కేటాయింపు వర్తిస్తుందని కేంద్రం పేర్కొంది. మార్చి 23 నుంచి ఈ అదనపు కేటాయింపులు సరఫరా చేస్తామని తెలిపింది. దీంతోపాటు వలస కూలీలకు ఐదు కిలోల గ్యాస్ సిలిండర్లు అందజేయాలని సూచించింది. సిలిండర్లు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన నిఘా పెట్టాలని ఆదేశించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియంశాఖ కార్యదర్శి లేఖలు రాశారు.

## యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం

(మొదటి తరువాయి)

ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర



దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా హార్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

## ఆయిల్ పామ్ రిఫైనరీ

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు. సోలార్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. 'ఆటోపామ్' సంస్థ వారు ఫోన్‌ను వాడుతూ పంటకు నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. బిందు సేద్యంలో పంటకు మందులను సైతం పంపవచ్చు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే పదేళ్ల పాటు వినియోగించుకోవచ్చని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆవిష్కరించిన సమీకృత వ్యవసాయ ప్రదర్శన ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఎంతో లాభదాయకం. 2-3 ఎకరాలు భూమి ఉన్న రైతులు ఒకే పంట కాకుండా వరి, కందులు, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు, పశుగ్రాసం, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టవచ్చు. రోజూ ఆదాయం పొందవచ్చని విద్యార్థిని శివాని తెలిపారు. సంప్రదాయ పంటలను సాగు చేసి నష్టాలు చవిచూసిన రైతులకు అధిక దిడుబడులు సాధించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిష్కరించిన నూతన వంగడాలు ఇవి. వరి రకాలు తెలంగాణ సోనా, కె.యన్.ఎమ్ 1638, కంది డబ్ల్యూఆర్జీ 255, పెసర ఎం.జి.జి. 385, వేరుశనగ జేసీజీ 2141, ఆముదం పీసీఎస్ 262, తెలంగాణ జొన్న, పాలెం రాగి వంటి సంకర జాతి విత్తనాలను ప్రదర్శించారు.3

## శ్రమ ఫలితం మాది, శిలాఫలకాలు మీవా?

(మొదటి తరువాయి)

సీఎం రేవంత్ ఆదివారం సిద్దిపేట పర్యటన నేపథ్యంలో పలు ప్రశ్నలు సంధించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మేం అసెంబ్లీలో చేసిన ఒత్తిడితోనే కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చిందని హరీశ్ రావు తెలిపారు. మా పోరాటం ఫలితంగానే ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న, పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాలను హరీశ్ రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.సిద్దిపేట జిల్లా నర్మెట్టలో 365 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 'సీఎం రేవంత్ రెడ్డి రేపు ప్రారంభించే ఆయిల్ ఫ్యాక్టరీ 2021లోనే ప్రారంభించాం. ఈ ఆయిల్ ఫామ్‌కి ప్రాణాధారం కాళేశ్వరం ప్రాజెక్టు. కాళేశ్వరాన్ని కూలేశ్వరం అన్న రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలి. కాళేశ్వరాన్ని అడ్డుకోవడానికి ఆయన అనేక ప్రయత్నాలు చేశారు. మొక్కవోని దీక్షతో పూర్తి చేసింది మేము. ఇప్పటికైనా కాళేశ్వరంపై చిల్లర మాటలు మానుకో అని హితవు చెప్పారు. ఆ ప్రాజెక్టు పూర్తి చేయడంలో అనేక విధాలుగా శ్రమ పడ్డాం. 20 కోట్ల లీటర్ల నీటి నిలువ సామర్థ్యం కలిగిన పాండ్ నిర్మించాం. మలేషియా టెక్నాలజీతో ఇండియాలోనే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించాం అన్నారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే ఆయిల్ ఫ్యాక్టరీ. దాన్ని ఈరోజు రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్, జిల్లా జైలు, ఆయుష్ ఆస్పత్రి, రెండు పీహెచ్సీలు నేను ఆరోగ్య శాఖ మంత్రిగా ఉండగా మంజూరు చేసి పూర్తి చేసినవి. వీటికి మీరు శిలాఫలకం వేసుకుని ప్రారంభిస్తున్నారు. ఇందులో మీరు చేసిందేమీ లేదు. మేము ఆలయాలు, విద్యాలయాలు, రిజర్వాయర్లు, జైళ్లు నిర్మించాం. రూ.78కోట్లతో 30 ఎకరాల్లో జిల్లా జైలు నిర్మించాం. కట్టించింది మేము, శిలాఫలకం మీరు వేసుకున్నారు. చేసుకో నాకేమీ ఈర్ష్య లేదు. కానీ శ్రమ ఎవరిది, శిలాఫలకం ఎవరిది?. కనపడిన ప్రతి దేవుడు మీద ఒట్టుపెట్టి రుణమాఫీ అన్నారు.. అది ఇప్పటికీ కాలేదు. సిద్దిపేట జిల్లాలో 22వేల మంది రైతులకు రూ.300కోట్ల రుణమాఫీ పెండింగ్‌లో ఉంది. ఒక నర్మెట్టలోనే 350మంది రైతులకు రుణమాఫీ కాలేదు. మా నియోజకవర్గంలో రుణమాఫీ అయ్యింది 48 శాతం, కానిది 52 శాతం. మూడు పంటలకు రైతు బంధు ఎగ్గొట్టారు. రేపు ఏ రైతు బంధు ఇస్తున్నారో రేవంత్ తెలపాలని డిమాండ్ చేశారు. పంటల బీమా రెండున్నర ఏళ్లుగా చేయలేదు. నష్టపోయిన రైతులకి ఒక్క రూపాయీ పరిహారం ఇవ్వలేదు. వడగళ్ల బాధిత రైతులకు నిధులు విడుదల చేయాలి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఏ ఒక్క పనీ సిద్దిపేటకు ఇవ్వలేదు. సిద్దిపేటలో జరుగుతున్న రూ.1071 కోట్ల పనులనూ అర్ధాంతరంగా రద్దు చేశారు. ఆ నిధులు వెంటనే పునరుద్ధరించాలి. ప్రభుత్వ వెటర్నరీ కాలేజీ, రంగనాయకసాగర్ టూరిజం, శిల్పారామం, స్పోర్ట్స్ స్టేడియం ఇలా అనేక పనులు రద్దు చేశారు. వీటిలో కొన్నిటిని కొడంగల్?కు రేవంత్ ఎత్తుకుపోయారు. ఇది ఒక ముఖ్యమంత్రి చేయాల్సిన పనేనా?. ఏ ముఖం పెట్టుకుని సిద్దిపేటకు వస్తున్నారు. మీరు రద్దు చేసిన గొప్పలు చెప్పుకోవడానికి

## ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు లేదు

(మొదటి తరువాయి)

శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల బిల్లుకు మద్దతు కోసం అన్నిపార్టీలకు లేఖలు రాస్తామని చెప్పుకొచ్చారు. 840 రోజులు అయినా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయట్లేదని మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు పెద్ద ఫ్రాడ్ అని ఎద్దేవా చేశారు. సీఎం సంతకం చేసిన్గ ÷ల్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. ఈ ఫైల్ ఢిల్లీ విమాన ప్రయాణంలో పోయిందా..?, ఎఫ్ఎస్ఎల్ అగ్నిప్రమాదంలో కాలిపోయిందా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఒక బ్జడెట్ మాత్రమే ప్రవేశపెట్టాల్సి ఉందని.. ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలు చట్టమైతే అన్నివర్గాలకు లాభం కలుగుతుందని చెప్పుకొచ్చారు. ప్రజల తరఫున ప్రైవేట్ మెంబర్ బిల్లు పెడుతున్నామని మాజీ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెట్టిన చరిత్ర అసెంబ్లీకి ఉందని ప్రస్తావించారు.ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు.. బీజేపీ ప్రైవేట్ మెంబర్ బిల్లు పెట్టిందని



మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును పబ్లిక్ డొమైన్‌లో ఉంచుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రైవేట్ మెంబర్ బిల్లును బీజేపీ వ్యతిరేకించినా ఇబ్బంది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం కోటి మోసాలు చేసిందని ధ్వజమెత్తారు. ప్రజల నుంచి ఓట్లు రాబట్టడానికి అడ్డగోలు హామీలు ఇచ్చిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీల హామీల అమలు చట్టంగ్గ ÷ల్‌పై సంతకం చేశారని ఉభయ సభల్లో గత గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తన ప్రసంగంలో చెప్పారని ప్రస్తావించారు.

# రాష్ట్ర బడ్జెట్ లో బీసీలకు అన్యాయం..

**● బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్**

**మిడ్జిల్, మార్చి21, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన ?3,24,234 కోట్ల బడ్జెట్ బీసీలను పూర్తిగా నిరాశపరిచి తీవ్ర అన్యాయానికి గురి చేసిందని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో ఖండించారు.తెలంగాణలో బీసీలు 56% జనాభా అయినా ఈ బడ్జెట్‌లో వారి అభివృద్ధికి కేటాయింపులు చాలా తక్కువ అని రూ.12,511 కోట్లు మాత్రమే మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.85% మాత్రమే కేటాయించడం తీవ్ర అన్యాయమన్నారు..జనాభా



ప్రాతిపదికంగా ఇది ఏమాత్రం సరిపోదనీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించినట్లుగా 20 వేల కోట్ల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని శ్రీనివాస్ సాగర్ ఆరోపించారు..గతంలో కేటాయింపులు పూర్తిగా ఖర్చు చేయకుండా మోసం చేసినట్టు ఈ ఏడాది కూడా గతంలో లాగా పునరావృతమవుతుందేమో అని అనుమానం వ్యక్తం చేస్తూ బీసీ సబ్-ప్లాన్ లేదు, జనాభా ప్రాతిపదికంగా వాటా లేదు, కుల గణన ఆధారంగా ప్రత్యేక కేటాయింపులు లేవు అని బీసీలను ఏ మాత్రం పట్టించుకోకుండా బడ్జెట్ ను తయారు చేశారన్నారు..బీసీలు ఇప్పటికైనా మేల్కొని ఐక్యంగా పోరాడకపోతే ఇలాంటి మోసాలకు పాల్పడకుండా ఉండేందుకు అవకాశం ఉందని ఈ బడ్జెట్ బీసీ మెజారిటీ ప్రజల అభివృద్ధిని పట్టించుకోలేదనీ ఇది కొందరికి మాత్రమే అవకాశాలు ఇచ్చే బడ్జెట్ గా ఉందన్నారు..

# మహబూబ్ నగర్ ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన





**● శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్**

**మిడ్జిల్, మార్చి 21, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):**
పవిత్ర రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాసాలు నిర్వహించిన ముస్లిం సోదర సోదరీమణులు ఈద్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న సందర్భంగా, మహబూబ్ నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఎస్పీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ఈద్గాల వద్ద, జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బంది పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. ప్రార్థన కార్యక్రమం అనంతరం చిన్నారులకు



మరియు ముస్లిం లందరికీ “ఈద్ ముబారక్” అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రంజాన్ పర్వదినాన్ని శాంతి, సామరస్య వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ప్రజల భద్రత దృష్ట్యా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రార్థనలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా నిరంతర పెట్రోలింగ్ కొనసాగిస్తూ ప్రజలకు భద్రత కల్పిస్తామని తెలిపారు. ఈ బందోబస్తు ఏర్పాట్లలో అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, ఉమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ పవిత్ర రంజాన్ పర్వదినం అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌభ్రాతృత్వం నింపాలని జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ ఆకాంక్షించారు.

# వాసవి బంధన్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**● గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ మేడ నరేష్ డాక్టర్ నారాయణస్వామి**

**ఎల్బీనగర్, మార్చి21(నేటి దర్శిని):**
శ్రీ లక్ష్మి కన్వెన్షన్ హాల్ కర్మన్ ఘాట్ లో మహిళా దినోత్సవం మేడ నరేష్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కమిటీ సభ్యులు డాక్టర్ నారాయణస్వామి గ్లోబల్ సెక్రటరీ, గ్రాంధీ సతీష్ గ్లోబల్ ట్రెజరర్, నగేష్ కమలాపురం వైస్ ప్రెసిడెంట్, విజయలక్ష్మి నీల, గ్లోబల్ ప్రెసిడెంట్, వనిత విభాగ్, కలకొండ వసంతి, గ్లోబల్ సెక్రటరీ వనిత విభాగ్, శివ నీరజ గ్లోబల్ ట్రెజరర్ వనిత విభాగ్, నూతన కమిటీ ఏర్పాటు ఈ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించాం. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ... మా యొక్క సేవా కార్యక్రమాలు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మెరుగైన సేవా భావంతో కొనసాగుతాయని వెల్లడించారు. కోవిడ్ సమయంలో రేషన్ నిత్యవసర సరుకులు ఆర్థికంగా ఇబ్బంది కలిగినవారికి అందజేశాము. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం మా గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా అందిస్తున్నాము అవార్డుల ప్రధానోత్సవములు . అక్కినేని అమల తీసుకోవడం జరిగినది. ఇంకా “మా గ్లోబల్ ఫౌండేషన్ “ద్వారా సమాజంలో అనేక రకాల సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని ఈ సందర్భంగా నరేష్ వెల్లడించారు. డాక్టర్ నారాయణస్వామి మాట్లాడుతూ.. ఈ మహిళా దినోత్సవం ఉదయం 6 గంటల నుండి







సాయంత్రం 6 గంటల వరకు ఉత్సాహభరితంగా కొనసాగింది ఈ కార్యక్రమంలో “తంబోలా గేమ్స్” ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం అందజేశాము. మహిళలు వారి హక్కులు సమాజం పట్ల వారి బాధ్యతలను వేదిక మీద మాట్లాడడం జరిగింది, ఇంకా ముమ్ముందు మా “గ్లోబల్ ఫౌండేషన్” ద్వారా అనేక రకాల సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని ఈ సందర్భంగా డాక్టర్ నారాయణస్వామి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది మహిళలు నాయకులు పాల్గొని విజయవంతం చేశారని తెలియజేశారు.

# చౌదర్ పల్లి లో ఘనంగా రంజాన్ వేడుకలు

**● మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ నాయిని నవీన్ రెడ్డి**



**యాచారం, మార్చి 21 ( నేటి దర్శిని ప్రతినిధి ):**
మండల పరిధిలోని చౌదర్ పల్లి లో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ రంజాన్ వేడుకలకు నవీన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని నాయిని నవీన్ రెడ్డి అన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తూ, క్రమశిక్షణతో ప్రార్థనలు నిర్వహిస్తారని చెప్పారు.కులమతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం రంజాన్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనంతరం ఎన్ ఎన్ ఆర్ వ్యవస్థాపకులు నవీన్ రెడ్డి ఈద్గా నిర్మాణానికి ముస్లిం సోదరులకు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ శ్రీశైలం, కొమ్ము సురేష్, అమీర్పేట రాజు, అల్తాఫ్, లకుమల్ల ఆనంద్ సన్నాయిలా జగన్, ప్రభాస్, విజేందర్, తారక్, ఇలియాస్, శివ,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల 7వ వార్డులో (ఊర)-చెరువు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన

**● ముఖ్యఅతిథులుగా పాల్గొన్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి**



**మిడ్జిల్, మార్చి 21, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో) :**
జడ్చర్ల మున్సిపాలిటీలోని 7వ వార్డులో పోచమ్మ గుడి సమీపంలోని (ఊర) చెరువు పునరుద్ధరణ (రెజువనేషన్) పనులకు నేడు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ , జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి పాల్గొన్నారు.రూ.1.11 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ చెరువు పునరుద్ధరణ పనుల ద్వారా స్థానికులకు నీటి వనరులు మెరుగుపడి, పర్యావరణ సమతౌల్యం సాధ్యమవుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతి రూపాయి ప్రజల అవసరాలకు వినియోగిస్తామని, చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# అంకెల గారడి,అరచేతిలో వైకుంఠం ఈ బడ్జెట్

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**




**మిడ్జిల్.మార్చి 21, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో )**
బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా.బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి వారు నేటి దర్శిని ప్రతినిధితో వారుమాట్లాడుతూ... 2026-2027 బడ్జెట్ చూస్తే కొత్త సీసాలో పాత సార పోసినట్లు ఉంది. అన్ని వర్గాలను దగా, నయవంచన చేసిన బడ్జెట్.ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు, అగ్రవర్ణ పేదలను నట్టేట ముంచిన బడ్జెట్.కాంగ్రెస్ ఓటు వేస్తే రైతుబంధుకు రామ్ రామ్, దళిత బందుకు జై భీమ్ అనిఆ మాటలను రేవంత్ సర్కార్ నిజం చేస్తుంది. కౌలు రైతుల ఊసు లేదు ఆటో వాళ్లకు, ఆర్టీసీ కార్మికులకు అన్యాయం జరిగింది. మహిళలకు, విద్యార్థినులకు అవమానం జరిగింది.ఉద్యోగులకు, నిరుద్యోగులకు దగా జరిగింది.ఏదైనా ఎలక్షన్ ఈ మధ్యలో వచ్చిందో దాని ఫలితాలతో రేవంత్ సర్కార్ కూలిపోతది.. కాంగ్రెస్కు ఓటు వేస్తే మోసపోతము, గోసపడుతాము అన్న మాటలు నిజమవుతున్నాయి.భూమి సూర్యుని చుట్టూ తిరుగుతుందని మనందరికీ తెలుసు కానీ,రేవంత్ సర్కారు ఏ పని చేసినా భూముల చుట్టూ తిరుగుతుంది. రియల్ ఎస్టేట్ దందా మాత్రమే గుర్తుకొస్తుంది. ఐదు బడ్జెట్లలో మూడు బడ్జెట్లు ఈరోజుతో పూర్తయినవి. మిగిలినవి రెండు మాత్రమే. కానీ వీళ్ళిచ్చిన హామీలలో ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా నెరవేర్చలేకపోయారు. ప్రజలందరూ అన్ని విషయాలు గమనిస్తూ ఉన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాజకీయంగా సమాధి చేయటం ఖాయం.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యవసాయం విద్యకు రాష్ట్ర బడ్జెట్ లో భారీ నిధులు....!

## వివిధ రంగాలకు బడ్జెట్ కేటాయింపులు

**ఉమ్మడి వరంగల్, మార్చి 21 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లాకు పలు రంగాలకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించారు. వ్యవసాయానికి రూపాయలు 23 , 179 కోట్లు, విద్యకు రూపాయలు 26, 674 కోట్లు కేటాయించడంతో ఉమ్మడివరంగా జిల్లాలో రైతులు విద్యార్థులకు లాభం చేకూరాలని ఉందని పేర్కొన్నారు. పర్యాటక కేంద్రాలైన రామప్ప, లక్నవరం కు రూ 4 కోట్లు , కాకతీయ విశ్వవిద్యాలయానికి రూపాయలు 40 కోట్లు, క్రీడా



పాఠశాలకు 42.80 కోట్లు పోలీస్ కమిషనరేట్ భవనాలకు రూపాయలు 10 కోట్లు, దేవాదుల ప్రాజెక్టుకు రూపాయలు 445 కోట్లు, బి ఎల్ ఐ ఎస్ కు 5 కోట్లు, కేటాయించారు. రైతు భరోసా ద్వారా 6.5 లక్షల మందికి ఏడాదికి రూపాయలు 900 నుంచి 1100 కోట్లు లబ్ధి లభించనుంది.3, 331 పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పడనున్నాయి. ఉచిత బస్ ప్రయాణంతో రోజు 55 వేల మహిళల ప్రయాణం చేస్తున్నారని, గృహ జ్యోతి ద్వారా 6.12 లక్షల మందికి ఉచిత విద్యుత్ కొనసాగుతుందని వివరించారు.మేడారం జాతర, ఫారెస్ట్ కాలేజీ, వెటర్నరీ కళాశాలకు కూడా నిధులు మంజూరు చేసినట్టు తెలిసింది.'

# వైభవంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

- **దేవస్థానము కమాన్ కి భూమి పూజ చేసిన రేగొండ రాజేష్, జువ్వాడి కృష్ణారావు**

**(నేటి దర్శిని): మల్లాపూర్ :మార్చి 21:** మండలంలోని గుండంపల్లి గ్రామ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. విడిసి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సామాజికవేత్త కోరుట్ల విజయ హాస్పిటల్ అధినేత డాక్టర్ రేగొండ రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని దేవస్థానం వద్ద కమాన్ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేగొండ రాజేష్ మాట్లాడుతూ కమాన్ కు అయ్యే ఖర్చు విజయ హాస్పిటల్ తరఫున నిర్మిస్తాం అని తెలియజేశారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ గుట్ట పైన మిగిలిన సీసీ రోడ్డు పనిని తొందర్లోనే పూర్తి చేస్తామని తెలియజేశారు. మల్లాపూర్ ఎస్ఐ అనిల్ కుమార్ స్వామివారిని దర్శించుకుని భక్తులు అధిక సంఖ్యలో ఉన్నందున భద్రత, వాహనాల పార్కింగ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు, వివిధ గ్రామాల సర్పంచ్లకు, వివిధ పార్టీల నాయకులకు, పాత్రికేయులను ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య,



సర్పంచ్ పద్మ నరసయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీడీసీ సభ్యులు జక్కుల రాజేందర్, పాల్తపు రాజారెడ్డి, మారు శేఖర్, నేముళ్ల ప్రశాంత్, రెబ్బాస్ నర్సయ్య, అంతడుపుల గంగాధర్, తునికి రంజిత్, మినుముల రమేష్, సౌకాని శ్రీను, వడ్డే రెడ్డి, అండెం నరసయ్య, కొత్తపల్లి నవీన్, గున్నాల గంగరాజం ఉప సర్పంచ్ జగ్గుల గంగాధర్, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ సంతోష్ యాదవ్, లక్ష్మారెడ్డి, దేవయ్య, నరేష్, కొమురయ్య, రాజా తిరుపతి, కిరణ్, అంజయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎలల జలపతి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పుంద్ర శ్రీను, ఎఏంసి డైరెక్టర్ నూతిపెల్లి రాజం, గొర్రె పెల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, కొత్తధామ్రాజుపల్లి, సర్పంచ్ లింబాద్రి, రొండ్ల రాజారెడ్డి, కిరణ్, పెంట శ్రీను, మల్లాపూర్ ఉప సర్పంచ్ సోమరెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవీందర్, సోమయ్య, శ్రీను, లక్ష్మణ్, రమేష్, అశోక్, చింటూ, విజయ్, రాకేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఖనిలో ఘనంగా రంజాన్ వేడుకలు..!

- **సమాజంలో సఖ్యత, ఐక్యత మరింత బలపడాలి:ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**(నేటి దర్శిని):గోదావరిఖని: మార్చి21** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం శారద నగర్, రామగుండం, గోదావరిఖని 4ఇంక్లైన్ ఈద్గా ల వద్ద శనివారం నిర్వహించిన ప్రార్థన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్, మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతిపల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులతో కలసి ప్రత్యేక నమాజ్‌లో పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసం మనకు సహనం, దానం, సోదరభావం వంటి గొప్ప విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు. గోదావరిఖని షాదీ ఖానా కొరకు 2008 సంవత్సరంలో 18గుంటల భూమి శాంక్షన్





చేయించి సుమారు రూ.46లక్షలు ఖర్చు చేయడం జరిగింది. మరో రూ.50లక్షల రూపాయలు విడుదల చేయించడం జరిగిందన్నారు. రామగుండం షాదీఖానా కొరకు రూ 2కోట్ల రూపాయలు, ముస్లిం యువత కోసం ఎలెక్ట్రికల్ స్కూటర్స్, స్టిచ్చింగ్ మిషన్ లు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో ఏ మునిసిపాలిటీలో లేని విధంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో 6 కార్పొరేటర్ సీట్లు ఇవ్వడం జరిగిందాన్నారు. రామగుండం చరిత్ర లోనే మొదటి సారిగా హజ్ కమిటీ మెంబర్ పదవిని ఒక ముస్లిం మహిళకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజంలో సఖ్యత, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషం నెలకొనాలని ప్రార్థిస్తూ, ఈ పర్వదినం అందరికీ మంచి ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్న విక్రయించాలి: జిల్లా కలెక్టర్

**ఉమ్మడి వరంగల్, మార్చి 21 (నేటి దర్శిని బ్యూరో):** ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మొక్కజొన్న విక్రయించాలని రైతులకు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు .రైతుల ఖాతాలో సకాలంలో డబ్బులు జమ అయ్యేలా పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. మొక్కజొన్న క్వింటాకు రూపాయలు 2,400 మద్దతు ధరను నిర్ణయించిందని, రైతులు పంటను విక్రయించేటప్పుడు తేమ శాతం 14 లోపు ఉండేలా చూసుకోవాలని సూచించారు.



# ఈద్గాల అభివృద్ధికి 3 కోట్లు మంజూరు: మంత్రి కొండ సురేఖ



**ఉమ్మడి వరంగల్, మార్చి 21 (నేటి దర్శిని బ్యూరో):** మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు .శనివారం రంజాన్ పర్వదిన సందర్భంగా మట్టేవాడ ,ఎల్బీనగర్ , వరంగల్ కోట రోడ్డు ఈద్గాల్లో రంజాన్ ప్రార్థనలకు మంత్రి హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఈ ఈద్గాలను 3 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి, ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎంఏ జబ్బార్, ఖి లా వరంగల్ ఎమ్మార్వో ఇక్బాల్, కార్పొరేటర్లు ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వేగంగా నిర్మాణం జరుగుతున్న వరంగల్ నూతన బస్టాండ్: కూడా చైర్మన్



**ఉమ్మడి వరంగల్, మార్చి 21 (నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ నూతన బస్టాండ్ 75 కోట్ల వ్యయముతో 2 ఎకరాలు 32 గుంటల విస్తీర్ణంలో జి ప్లస్ 4 అంతస్తులతో అత్యాధునిక బస్టాండ్ నిర్మాణం వేగంగా జరుగుతుందని కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి తెలిపారు. బస్టాండ్ లో జరుగుతున్న పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునాది పనులు పూర్తయ్యాయని, ప్రస్తుతం పిల్లర్లు, స్లాబ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని వివరించారు. ఒకేసారి 32 బస్సులు నిలిచేలా ప్రత్యేక ఫ్లాట్ ఫామ్ లు, షాపింగ్ జోన్లు, పార్కింగ్ సెల్లార్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



**ఉమ్మడి వరంగల్, మార్చి 21 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రార్థనలు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ముస్లిం సోదరులు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వరంగల్ నగరంలోని మట్టేవాడ,ఎల్బీనగర్ , కోట రోడ్ ప్రాంతాల్లోని ఈద్గాల్లో ముస్లిం సోదరులు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ముస్లిం సోదరులు నూతన వస్త్ర ధరించి ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, దేశం, సమాజం బాగుండాలని అల్లాను వేడుకున్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వరంగల్ నగర పోలీసులు ప్రతిష్ట బందోబస్తు నిర్వహించారు'

# రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి ప్రాధాన్యత: ఎమ్మెల్యే



**ఉమ్మడి వరంగల్, మార్చి 21 (నేటి దర్శిని బ్యూరో):** రంజాన్ మాసం సహనం దానధర్మాలు ,సోదర భావానికి ప్రతీక అని, రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యతఇస్తోందనివరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు .వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పవిత్ర రంజాన్ సందర్భంగా శనివారం కాజీపేట 63వ డివిజన్లోని ఈద్గా మైదానం, 6 డివిజన్ పరిధిలోని బొక్కలగడ్డ ఈద్గా మైదానాల్లో ఎమ్మెల్యే పాల్గొని ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన కసిరెడ్డి నారాయణరెడ్డి...



**ఆమనగల్, మార్చి 21,(నేటి దర్శిని ప్రతినిధి);** ఆమనగల్ పట్టణంలో శనివారం ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఐక్యత, సహనం,దానధర్మాలకు ప్రతీకగా నిలుస్తుందని అల్లాహ్ కృపతో అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ హెచ్ ఎస్ ఓ వెంకటేశ్వర్లు,మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్,మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణా నాయక్,ఖాదర్ ఖాద్రి,ఎండి అబ్దుల్ రహీం,కరీం, మెకానిక్ బాబా,ముస్లిం మత పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వగృహంలో మున్సిపల్ చైర్మన్‌కు రంజాన్ శుభాకాంక్షలు

- మత సామరస్యానికి నిదర్శనం
- కొత్తూరులో ఐక్యతకు నాంది





**కొత్తూరు,మార్చి21 (నేటి దర్శిని ప్రతినిధి):** రంజాన్ పండుగ సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీలో మత సామరస్యానికి అద్భుతమైన నిదర్శనం కన్పించింది. ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు కొత్తూరు మున్సిపల్ చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ రంజాన్ పండుగ అనేది కేవలం ఒక మతానికి సంబంధించిన పండుగ మాత్రమే కాకుండా, సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే మహత్తర పర్వదినమని పేర్కొన్నారు. ఉపవాస దీక్షలు మనుషుల్లో సహనం, క్రమశిక్షణ, సేవాభావం పెంచుతాయని అన్నారు. ముస్లిం సోదరులు 30 రోజుల పాటు కఠిన నియమ నిష్ఠలతో ఉపవాసాలు పాటించడం వారి భక్తిశ్రద్ధకు నిదర్శనమని కొనియాడారు. సమాజంలో శాంతి, సఖ్యతలు నెలకొల్పడంలో ఇలాంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కొత్తూరులో జరిగిన ఈ కలయిక మత సామరస్యానికి, ఐక్యతకు బలమైన సందేశాన్ని అందించింది.

## ఐక్యతే శక్తి -స్నేహమే బలం

- యువ నాయకులు శ్రీ మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, మార్చి21 (నేటి దర్శిని):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇబ్రహీంపట్నం పరిధిలోని దర్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రంజాన్ పండుగ సౌహార్ద్రం, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలను సమానంగా గౌరవించడం, వారి పండుగల్లో భాగస్వామ్యం కావడం తన కుటుంబం ఎప్పటి నుంచో అనుసరిస్తున్న సంప్రదాయమని తెలిపారు. ప్రజల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలకు తావు లేకుండా, అభివృద్ధి మరియు ఐక్యతే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా, సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ముస్లిం సోదరులు యువ నాయకుడి చర్యను అభినందిస్తూ, ఆయన నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ నగర్ మసీదులో రంజాన్ ప్రార్థనలు





- ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి

**ఆర్కే పురం, మార్చి21 (నేటి దర్శిని):** రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ మసీదులో జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని ముస్లిం సోదరులను ఆయన కలిసి, పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రమశిక్షణ, దానగుణం, భక్తికి నిదర్శనం రంజాన్ పండుగ అని కొనియాడారు. గంగా-జమున తహజీబ్ సంస్కృతికి ప్రతీకగా అందరం కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంతోషకరమని అన్నారు.నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆ అల్లాహ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు. పండుగ వేళ పేదలకు అండగా నిలవడంలో ముస్లిం సోదరుల సేవా దృక్పథం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, రాజు నాయక్,దుబ్బాక శేఖర్, యాదవ రెడ్డి అక్బర్,అల్లేటి కిరణ్, పాష,మొహమ్మద్, షఫి,నబీ, పటేల్ ,వినయ్ మరియు మసీదు కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆనంద నగర్ లో ఘనంగా శ్రీ తన్వీరా ప్రారంభోత్సవం





**నాగోల్, మార్చి21 (నేటి దర్శిని):** శ్రీ తన్వీరా వస్త్రాలయం నాగోల్ డివిజన్ ఆనంద్ నగర్ లో ఈ ప్రారంభోత్సవానికి మరీ శశిధర్ రెడ్డి (ఫార్మర్ విసి ఎన్ డి ఎం ఏ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా) హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ ప్రారంభోత్సవంలో ఓబీసీ మూర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల అరుణ సురేందర్ యాదవ్, తెలంగాణ రెడ్డి జాగృతి మహిళా అధ్యక్షురాలు నూకల పద్మారెడ్డి, పావని రెడ్డి, ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలకు వస్త్రా రంగాల్లో పూర్తి అవగాహన ఉంటుందని వారు కచ్చితంగా ఈ రంగంలో రాణిస్తారని అన్నారు. ప్రొప్రైటర్ స్వాతి రెడ్డి మాట్లాడుతూ... మా వద్ద అన్ని రకాలైన చీరలు లేడీస్ పిల్లలకు పెద్దలకు అందరికీ స్టిచ్చింగ్ అందుబాటులో ఉంటాయని అన్నారు. చీరలన్నీ కూడా చాలా బ్రాండెడ్ అండ్ క్వాలిటీతో ఉంటాయని అన్నారు. ప్రారంభోత్సవ ఆఫర్ గా వారం రోజులు ప్రతి కొనుగోలు పై 10% డిస్కౌంట్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు అని తెలియజేశారు.

## మేకగూడలో రంజాన్ పర్వదిన వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బండారు రాజు ముదిరాజ్ శుభాకాంక్షలు



**నందిగామ,మార్చి21 (నేటి దర్శిని ప్రతినిధి):** మేకగూడ గ్రామం మూడవ వార్డ్ సభ్యుడు బండారు రాజు ముదిరాజ్ రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరి సోదరిమనులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ అనేది సామరస్యానికి ఒకతనానికి మరియు సహనానికి ప్రతీక అని పేర్కొన్నారు. ముస్లిం సమాజం గ్రామ సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ పవిత్ర క్షణాలను అందరం సంతోషంగా ఐక్యతతో జరుపుకోవాలని సూచించారు. అంతేకాక గ్రామంలో అన్ని వర్గాల మధ్య శాంతి మరియు మైత్రి భావాలను ప్రోత్సహించడం అత్యంత అవసరమని బండారు రాజు ముదిరాజ్ అన్నారు. ఈ పండుగను సాంప్రదాయ రీతిలో జరుపుకునే విధంగా సామాజిక సేవల్లో భాగస్వామ్యం అవ్వడం గౌరవంగా భావించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామవాసులందరూ పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు పురుషులు కలిసి ఈ పవిత్ర రోజును సంతోషంగా జరుపుకున్నారు.

## కర్మన్‌ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయంలో నిత్య ప్రసాదం పంపిణీ

- వేసవి వేడిలో 2,000 మందికి పైగా భక్తులకు చల్లని మజ్జిగ
- సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న నిర్వాహకులు, మిత్రులు




**ఎల్.బి.నగర్, మార్చి21 (నేటి దర్శిని):** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో రెండు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఇందులో భాగంగా కర్మన్‌ఘాట్ ఆంజనేయ స్వామి ఆలయంలో నిత్య ప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించగా, మరోవైపు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు.నిత్య ప్రసాద కార్యక్రమంలో సుమారు 1,200 నుండి 1,500 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో స్వీకరించారు. అలాగే వేసవి వేడిని తట్టుకోడానికి నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో 2,000 మందికి పైగా భక్తులు చల్లని మజ్జిగను ఆస్వాదించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, తమ సంస్థపై భగవంతుడు ఎల్లప్పుడూ ఆశీస్సులు కురిపించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడడం తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, ఈసీ సభ్యులు సిద్ధార్థ్ పాల్చం, సునీల్ దరాడే, సురేష్ ధావలే, పాకా సతీష్ యాదవ్, ఆనంద్ చోక్డా పాల్గొన్నారు. అదనంగా మిత్రులు శేఖర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలు యేకుల అనిత సురేష్

- ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచన
- ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా కృషి, సామాజిక న్యాయం, ప్రజా రక్షణే ధ్యేయంగా పనిచేస్తా: యేకుల అనిత సురేష్





**దేవరకొండ, మార్చి21 ( నేటి దర్శిని):** నల్గొండ జిల్లా స్థాయి నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ నూతన సభ్యురాలిగా ప్రభుత్వం నియమించిన యేకుల అనిత సురేష్ శనివారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తనపై నమ్మకంతో ప్రభుత్వం ఈ బాధ్యతాయుతమైన పదవిని అప్పగించినందుకు మరియు ఈ ప్రక్రియలో సహకరించినందుకు ఎమ్మెల్యేకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ అనిత సురేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగంలో ఈ కమిటీ పాత్ర అత్యంత కీలకమని కొనియాడారు. "ప్రభుత్వం సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, రక్షణ కల్పించే ఉద్దేశంతో ఈ కమిటీలను ఏర్పాటు చేసింది. ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, అట్టడుగున ఉన్న ప్రజలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని నిరంతరం పర్యవేక్షించాలి" అని ఆయన సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే సమావేశాల్లో వాటిని ప్రస్తావించి, ప్రభుత్వ పథకాలు మరియు పరిహారం బాధితులకు సకాలంలో అందేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం యేకుల అనిత సురేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మరియు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "ప్రభుత్వం కల్పించిన ఈ గొప్ప అవకాశాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా భావిస్తాను. జిల్లాలో సామాజిక వివక్షత లేని సమాజం కోసం, సామాజిక సామరస్యం పెంపొందించడం కోసం నా వంతు కృషి చేస్తాను" అని ఆమె అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడటమే తన ప్రథమ ప్రాధాన్యత అని, ప్రజలకు మరియు జిల్లా యంత్రాంగానికి మధ్య ఒక బలమైన వారధిలా పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు మరియు ప్రముఖ నాయకులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

- తెలిపిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్, మార్చి21 (నేటి దర్శిని):** ముస్లిం సహోదరులకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి రంజాన్ పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు చింతలకుంట లోని వారి పాత ముస్లిం మిత్రుల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రారంభం నుంచి చివరి రోజు వరకు ప్రతి రోజూ ప్రత్యేక దైవ ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, భక్తి శ్రద్ధలతో ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరిస్తారని ఆయన అన్నారు. పరస్పర శాంతి, సహనం, సౌభ్రాతృత్వం, ప్రేమాభిమానాలు పరిమళిస్తాయని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఖైసర్, నవీద్, మొబిన్, నజీర్, ఫయాజ్, అనాస్, అద్నాన్, సయ్యద్, సమీర్, షఫీ, సాయివర్మ, మాసాన్, మినాజ్, తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న జక్కిడి రఘువీర్ రెడ్డి



**మనసురాబాద్, మార్చి21 (నేటి దర్శిని):** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని మన్సూరాబాద్ పెద్ద మస్జిద్ లో పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని, ముస్లిం సోదరులకు హృదయపూర్వక రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన జక్కిడి రఘువీర్ రెడ్డి. రంజాన్ మాసం మనకు సహనం, కరుణ, మరియు పరస్పర గౌరవం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. ఈ పవిత్ర సమయంలో ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలు, కలహాలు త్వరగా ముగిసి, శాంతి నెలకొనాలని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగింది. ప్రతి మనసులో ప్రేమ, ప్రతి ఇంటిలో ఆనందం, ప్రతి సమాజంలో సామరస్యం నెలకొనే రోజుల కోసం మనందరం కలిసి ముందుకు వెళ్దామని అన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్





- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్
- ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి సామూహిక ప్రార్థనలు
- ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉన్నది



**దేవరకొండ, మార్చి21 (నేటి దర్శిని ):** రంజాన్ పండుగ ఆత్మశుద్ధికి, క్రమశిక్షణకు మరియు మత సామరస్యానికి ప్రతీక అని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. పవిత్ర ఈద్-ఉల్-ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం దేవరకొండ పట్టణంలోని ఈద్గా మైదానంలో ఏర్పాటు చేసిన సామూహిక ప్రార్థనలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మరియు సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, వారిని ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యానికి వేదిక దేవరకొండ. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నెల రోజుల పాటు అత్యంత నిష్ఠతో ఉపవాస దీక్షలు పాటించి, జరుపుకునే రంజాన్ పండుగ మానవాళికి ప్రేమ, కరుణ మరియు సహనాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం గంగా-జమునా తెహజీబ్‌కు నిలయమని, ఇక్కడ అన్ని మతాల వారు సోదరభావంతో మెలగడం గర్వకారణమని కొనియాడారు. "అల్లా ఆశీస్సులతో ప్రతి ముస్లిం కుటుంబం ఆనంద ఆరోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలి" అని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. సంక్షేమానికి పెద్దపీట ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి మైనార్టీ సోదరుడికి అందేలా చూస్తామని, వారి విద్యా, ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తామని హామీ ఇచ్చారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని వర్గాల ప్రజల సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు.


# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు



**మనసురాబాద్, మార్చి21 (నేటి దర్శిని):** రంజాన్ పండుగ సందర్భంగా ఎల్. బి నగర్ నియోజకవర్గం పలు డివిజన్ లలో ముస్లిం సోదర, సోదరీమణులతో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్న, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సోదరభావానికి, త్యాగానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషదాయకం అన్నారు. ఈ పండుగ అందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ఆకాంక్షిస్తూ... నియోజకవర్గంలో గంగా-జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుకుంటూ, అందరం కలిసికట్టుగా అభివృద్ధి పథంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతర ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.


# జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు యేకుల అనిత సురేష్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

- సామాజిక బాధ్యతతో పనిచేయాలని ఆకాంక్షించిన నేతలు
- నియామకానికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపిన యేకుల అనిత సురేష్



**కొండమల్లేపల్లి, మార్చి21 (నేటి దర్శిని):** నల్గొండ జిల్లా స్థాయి నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సభ్యురాలిగా నియమితులైన యేకుల అనిత సురేష్ శనివారం కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దుదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వం తనను ఈ బాధ్యతాయుతమైన పదవికి ఎంపిక చేయడంలో మొదటి నుండి ఎంతో ప్రోత్సాహాన్ని అందించి, పూర్తిస్థాయిలో సహకరించినందుకు వారికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దుదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ యేకుల రాజారావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యా నాయక్, నాయకులు సురేందర్ రెడ్డి, రతన్ లాల్, ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు భిక్షపతి తదితరులు అనిత సురేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. జిల్లా స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి, ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు ఈ కమిటీ ఒక వేదికలా పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అప్పగించిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమ సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ప్రజా సేవకే నా ప్రథమ ప్రాధాన్యత: అనిత సురేష్ ఈ సందర్భంగా అనిత సురేష్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ కు 6 ప్రణామ డే కేర్ సెంటర్లు మంజూరు...!



**ఉమ్మడి వరంగల్, మార్చి 21 (నేటి దర్శిని బ్యూరో):** ఉమ్మడి వరంగల్ జిల్లాకు 6 ప్రణామ డే కేర్ సెంటర్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్ ,హనుమకొండ, మహబూబాద్, ములుగు, భూపాలపల్లి ,జనగామ జిల్లాల్లో ఏర్పాటు చేయనట్లు వివరించారు. వృద్ధులకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో నిర్వహించినట్లు తెలిసింది.

# కరాటే మాస్టర్ డి.రాముకు ఉగాది జాతీయ పురస్కారం



**ఎల్బీనగర్, మార్చి21 (నేటి దర్శిని):** శిఖరం ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన ఉగాది పురస్కారం-2026 ప్రదానోత్సవ కార్యక్రమంలో కరాటేలో విశేష సేవలందించిన కరాటే మాస్టర్ డాక్టర్ డి.రాముకు పరాభవ నామ ఉగాది జాతీయ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అవార్డును అందుకున్న డి.రాము మాట్లాడుతూ కరాటే రంగంలో ఎంతో మంది విద్యార్థులకు తర్ఫీదును ఇచ్చి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. తాను చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు పద్మరాజు, లంక లక్ష్మీ నారాయణ, రాగ రంజని, నిర్వాహకులు గొల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పండిట్ దీన్ దయాళ్ అడుగుజాడలు అనుసరణీయం

## బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్



**ఉమ్మడి వరంగల్, మార్చి 21(నేటి దర్శిని బ్యూరో):** బిజెపి యొక్క ప్రధాన సైదాంతిక పునాది, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానతావాదం అని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. వరంగల్ జిల్లా గిర్మాజీపేట మండలం ఆధ్వర్యంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన అధ్యక్షతన గుజరాత్ సమాజ్ భవన్లో నిర్వహించిన 'దీన్ దయాళ్ ప్రశిక్షణ అభియాన్'లో బిజెపి వరంగల్ జిల్లా గంటా రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో సమావేశమై, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆదర్శాలను, సిద్ధాంతాలను చర్చించి, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతర అధ్యయనం సంస్థాగత క్రమశిక్షణ, సమర్థవంతమైన సమాచార మార్పిడి ఎంత కీలకమో కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. నిరంతర శ్రమ, సైద్ధాంతిక నిబద్ధతతోనే సంస్థాగత నిర్మాణం మరింత పటిష్టమవుతుందని, బిజెపి యొక్క ప్రధాన సైద్ధాంతిక పునాది పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, ఇది కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానాలకు భిన్నంగా, మానవుడిని కేంద్రంగా ఉంచుకుని, వ్యక్తిగత , సామాజిక శ్రేయస్సును, ఆధ్యాత్మికతను సమన్వయం చేసే స్వదేశీ ఆర్థిక, రాజకీయ నమూనా వంటి అంశాలపై కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, ప్రశిక్షణ అభియాన్ అబ్జర్వర్ కనుకుంట్ల రంజిత్ కుమార్, జిల్లా నాయకులు కూచన క్రాంతి కుమార్, మాదాసు రాజు, మండల అధ్యక్షులు సీతా నాగరాజు, మండల నాయకులు రామిని సుమన్, జెట్లింగ్ శివ, కొత్తకొండ రాజేష్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ చైర్మన్ లకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



**ఉమ్మడి వరంగల్, మార్చి 21 (నేటి దర్శిని బ్యూరో):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ రియాజ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, హన్మకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ నివాసాలకు వర్ధన్నపేట ఎమ్మెల్యే వెళ్లి వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావం, సహనం, దానం వంటి విలువలను ప్రతిబింబించే పవిత్రమైన పండుగ అని అన్నారు. సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు ఎంతో తోడ్పడతాయని పేర్కొన్నారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ శాంతి, సౌభ్రాతృత్వం కలగాలని ఆకాంక్షించారు

# శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి



**ఉమ్మడి వరంగల్, మార్చి 21)నేటి దర్శిని బ్యూరో):** వరంగల్ నగరంలోని 19వ డివిజన్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో జిడబ్ల్యూఎంసీ సాధారణ నిధులు రూ 29.70 లక్షల అంచనాలతో చేపట్టనున్న బిటి ఫ్లోరింగ్ నిర్మాణ పనులకు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు .ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు .ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కార్పోరేటర్ స్వర్ణలత భాస్కర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు: కలెక్టర్



**ఉమ్మడి వరంగల్, మార్చి 21(నేటి దర్శిని బ్యూరో):** పాఠశాల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం ఈనెల 23న మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్ పరిపాలన భవనం ప్రాంగణంలో 7,8,9వ తరగతుల విద్యార్థులు రూపొందించిన క్రాఫ్ట్, ఆర్ట్ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉత్తమ ప్రదర్శనను ఎంపిక చేసి బహుమతులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములై సృజనాత్మకతను ప్రదర్శించాలన్నారు.

# ఎమ్మెల్యే ఫ్లెక్సీ పెట్టు... అక్రమ నిర్మాణం దర్జాగా కట్టు..!

- అమీన్పూర్‌లో అక్రమ నిర్మాణాల పరంపరపై ప్రజల ఆగ్రహం
- ప్రజావాణి దరఖాస్తులు చెత్త బుట్టలోకేనా...!
- అమ్యామ్యాలు అందితే చాలు ఎవరెలా పోతే మాకేంది అంటున్న అధికారుల తీరు..!
- ప్రభుత్వ ఆదాయానికి కోట్లల్లో నష్టం వస్తున్న నిద్ర నటిస్తున్న అధికారులు..!






**అమీన్పూర్, మార్చి21 (నేటి దర్శిని):** అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు అదుపు తప్పి కొనసాగుతున్నాయి. అధికార యంత్రాంగం కళ్లముందే నిబంధనలను ధిక్కరించి నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ, టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ నాయకుల అండదండలు, మామూల్ల వ్యవస్థ, బాధ్యతారాహిత్యం కలిసి అక్రమ నిర్మాణాలకు బలమైన ఆధారంగా మారాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమీన్పూర్, బీరంగూడ, శివాలయం కమాన్ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా భారీ నిర్మాణాలు పెరుగుతున్నాయి. రహదారులపై ఆక్రమణలు, పార్కింగ్ స్థలాలను నిర్మాణాలుగా మార్చడం, నివాస అనుమతులతో వాణిజ్య సముదాయాల నిర్మాణం వంటి ఘటనలు విస్తృతంగా జరుగుతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం, నీటి పారుదల లోపాలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. బీరంగూడ బ్యాంకు కాలనీ, శివాలయం కమాన్ పరిధిలోని హౌస్ నెంబర్ 6-1111/జి-1 వద్ద జరుగుతున్న భారీ నిర్మాణం, అలాగే సాయి రాజేశ్వరి కాలనీలో ప్లాట్ నెంబర్ 381 వద్ద అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారి మీదకే విస్తరించిన ఈ నిర్మాణాల వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని చెబుతున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు




స్పందించలేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**"నోటీసులు ఇచ్చాం" అంటూ సరిపెడుతున్న అధికారులు**

టౌన్ ప్లానింగ్ అధికారుల స్పందన ఎప్పుడూ ఒకే విధంగా ఉంటోందని ప్రజలు విమర్శిస్తున్నారు. "నోటీసులు ఇచ్చాం, త్వరలో చర్యలు తీసుకుంటాం" అనే మాటలకే పరిమితం అవుతున్నారని, కానీ ఆ చర్యలు ఎప్పుడు తీసుకుంటారో స్పష్టత లేదని అంటున్నారు.

**మామూల్ల ఆరోపణలు...**

రాజకీయ అండదండలు

అక్రమ నిర్మాణాలు నిరభ్యంతరంగా సాగడానికి ప్రధాన కారణం మామూల్ల వ్యవస్థేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణదారులు అధికారులకు లంచాలు చెల్లించడం వల్లే కళ్లుమూసుకుని చూస్తున్నారని, కొందరు రాజకీయ నాయకుల పరోక్ష మద్దతుతో ఈ వ్యవహారం కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వానికి కోట్లలో ఆదాయ నష్టం**

అనుమతులు లేకుండా నిర్మాణాలు జరగడం వల్ల డెవలప్‌మెంట్ ఛార్జీలు, పన్నులు ప్రభుత్వ ఖజానాకు చేరడం లేదని నిపుణులు చెబుతున్నారు. దీని ప్రభావం అభివృద్ధి పనులపై పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రమాదాల ముప్పు**

పట్టణాభివృద్ధి నిబంధనలు ప్రజల భద్రత కోసం ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘించడం వల్ల అగ్ని ప్రమాదాలు, భవనాల కూలిపోవడం వంటి ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని ఇంజనీర్లు చెబుతున్నారు.

**తాత్కాలిక చర్యలేనా..?**

ఇప్పటివరకు తీసుకున్న చర్యలు తాత్కాలికంగానే మిగిలిపోయాయని, కొంతకాలం తర్వాత మళ్లీ అదే పరిస్థితి కొనసాగుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. నిబంధనలు పాటించే వారికే నష్టం, ఉల్లంఘించే వారికి లాభమా అని ప్రశ్నిస్తున్నారు.

**పారదర్శకత కోసం డిమాండ్**

ఫిర్యాదులకు వేగంగా స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, అనుమతుల వివరాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలని సివిల్ సొసైటీ సంస్థలు సూచిస్తున్నాయి. అక్రమ నిర్మాణాల గుర్తింపుకు డ్రోన్ సర్వేలు చేపట్టాలని కూడా కోరుతున్నారు.

**చివరగా... ప్రభుత్వం స్పందిస్తుందా?**

చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లలో కూడా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమీన్పూర్‌లో అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి. స్థానికులు మాత్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.'




# పల్లెటూరి ప్రేమకథగా 'బ్యాండ్ మేళం'.. ట్రైలర్ విడుదల

టాలీవుడ్ ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ సమర్పణలో, సతీష్ జవ్వాజి దర్శకత్వంలో తెరకెక్కిన మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'బ్యాండ్ మేళం' విడుదలకు సిద్ధమైంది. ఈ చిత్రం మార్చి 26న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. హర్ష్ రోషన్, శ్రీదేవి జంటగా నటించిన ఈ చిత్రంలో సీనియర్ నటుడు సాయి కుమార్ కీలక పాత్రలో కనిపిస్తున్నారు.ట్రైలర్ గమనిస్తే, ఇది ఒక పక్కా పల్లెటూరి నేపథ్య ప్రేమకథగా కనిపిస్తోంది. చిన్నప్పటి నుంచి బావ, మరదల్లా కలిసి పెరిగిన గిరి (హర్ష్ రోషన్), రాజి (శ్రీదేవి) మధ్య ఏర్పడిన అనుబంధం, ఆ తర్వాత చోటుచేసుకున్న అపార్థాలు, సంగీతం చుట్టూ తిరిగే కథాంశం ఆసక్తికరంగా ఉన్నాయి. వినోదం, ఎమోషన్స్ మరియు విజయ్ బుల్గానిన్ అందించిన మ్యూజిక్ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.



# అయేషా ఖాన్ గ్లామర్ షో..



# స్వజనుల సంరక్షణ కోసం.

సాయిదుర్గతేజ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా పాన్ ఇండియా చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్ కేపీ దర్శకత్వంలో ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రస్తుతం క్లైమాక్స్ ఘట్టాల చిత్రీకరణ జరుగుతున్నది. ప్రముఖ స్టంట్ డైరెక్టర్ కెవిన్ ఆధ్వర్యంలో రోమాంచితమైన యాక్షన్ ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు.రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ కథ ఇదని, ఓ క్రూరుడైన నియంతను అంతమొందించి తన గ్రామ ప్రజలను కాపాడే రక్షకుడిగా సాయిదుర్గతేజ్ పాత్ర శక్తివంతంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. రా అండ్ రస్టిక్ ఫీల్‌తో సాగే యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల్ని మెప్పిస్తుందని దర్శకుడు తెలిపారు. ఐశ్వర్యలక్ష్మి, జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాతలు: కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి, రచన-దర్శకత్వం: రోహిత్ కె.పి.



# పాతకాలపు ఆలోచనలు పక్కనాపెట్టండి

కథకు ప్రాధాన్యతనిచ్చి, ఆ కథలో తన పాత్ర పరిధి ఎంత ఉన్నా.. నటించే జెన్యూన్ హీరోలు నేటికాలంలో లేరని నటి తాప్సీ అన్నారు. ఇటీవలే బాలీవుడ్‌లో హీరోల ఆధిపత్య ధోరణి, అభద్రతాభావంపై తాప్సీ హాట్ హాట్ కామెంట్లు చేశారు. ఇంకా మాట్లాడుతూ 'సినిమాలో తన పాత్ర కంటే హీరోయిన్ పాత్ర ఎక్కువగా ఉందంటే, చిన్నహీరోలు కూడా నటించడానికి వెనకడగు వేస్తున్నారు. కథ ఎంత గొప్పదైనా సరే.. హీరోయిన్ డామినేషన్‌ని మాత్రం వాళ్లు సహించలేరు.ఈ అభద్రతాభావం చాలామంది హీరోలకు ఉంది. తెరపై హీరోయిన్ హైలైట్ అయితే.. తన ఇమేజ్ దెబ్బతింటుందని వారి భావన. ఇలా అయితే.. మంచి కథలు ఎలా వస్తాయి?' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది తాప్సీ పన్ను. 'కేవలం తమ పాత్రలకు మాత్రమే ప్రాధాన్యత ఉండాలి, హీరోయిన్లు పాటలకు మాత్రమే పరిమితం కావాలనే పాతకాలపు ఆలోచనల నుంచి పరిశ్రమ బయటకు రావాలని, నిజాయితీగా కథను ప్రేమిం చే నటులు ఉంటే వైవిధ్యమైన సినిమాలు వస్తాయని తాప్సీ అభిప్రాయపడింది.

# 'శంబాల' దర్శకుడితో సందీప్ కిషన్ సరికొత్త ఫాంటసీ అడ్వెంచర్.!




యువ కథానాయకుడు సందీప్ కిషన్ తన కెరీర్‌లో మరో మైలురాయి లాంటి ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఇటీవలే 'శంబాల' చిత్రంతో సూపర్ హిట్ అందుకుని ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు యుగంధర్ ముని ఇప్పుడు అదే స్థాయి భారీ కాన్సెప్ట్‌తో సందీప్ కిషన్‌ను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రం ఒక హై-వోల్టేజ్ ఫాంటసీ అడ్వెంచర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. కొన్ని యుద్ధాలు ముగియవు.. కొంతమంది రాజులు మరణించరు (ాశీఎవ ఝతీం అవజవతీ వఅ.. ాశీఎవ ిఱఅస్త్రం అవజవతీ ఱవ) అనే పవర్‌ఫుల్ మరియు ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, ఇది ఒక గొప్ప చారిత్రక లేదా పురాణ సంబంధిత నేపథ్యం ఉన్న ఎపిక్ సాగా అని స్పష్టమవుతోంది. రాజశేఖర్ అన్నభిమోజు మరియు మహిధర్ రెడ్డి సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.సందీప్ కిషన్ కెరీర్‌లో 33వ చిత్రంగా (ాఖ33) రాబోతున్న ఈ ప్రాజెక్ట్, ఆయన మునుపటి సినిమాల కంటే భిన్నమైన మేకోవర్‌లో ఉండబోతోందని సమాచారం. విజువల్ వండర్‌గా తీర్చిదిద్దనున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నద్ధమవుతోంది. వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సందీప్ కిషన్, ఈ ఎపిక్ సాగాతో పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను విస్తరించుకోనున్నారు.

# నితిన్ మళ్లీ గాడిలో పడేనా?



టాలీవుడ్ హీరో నితిన్ ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది.రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా, కొత్త తరహా కథలతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365